తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
పేజీలు : 08 | గురువారం
27 జూన్ 2024
Follow :





## మాదక ద్రవ్యాల బారిన పడి యువత జీవితాలు నాశనం చేసుకోవద్దు

### వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో జూన్26 (జనంసాక్షి) :** మాదక ద్రవ్యాల బారిన పడి యువత జీవితాలు నాశనం చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. జూన్ 26న ప్రపంచ మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణా దినోత్సవాన్ని పోలీస్, జిల్లా సంక్షేమ దాఖలు సంయుక్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన భారీ ర్యాలీలో జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్ లోక్ నాథ్ రెడ్డి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలను ఒక్కసారి వాడి చూద్దామని ఒక్కసారి వాడటం వల్ల బానిస అయిపోనని అనుకొని మొదటిసారి వాడతారన్నారు. ఆ ఒక్కసారి అని చేసిన మొదటి తప్పుకే యువత కాలక్రమేణా బానిసలై తన జీవితం తో పాటు తనపై ఆధార పడి ఉన్న కుటుంబ సభ్యుల జీవితాలు ఛిద్రం అయిపోతాయని పేర్కొన్నారు. యువత గొప్ప కలలు కానీ వాటి సాకారానికి పాటు పడాలని కోరారు. జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఎక్కడైనా మత్తు పదార్థాలు వాడినట్లు తెలిసిన, ఉత్పత్తి చేసిన పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల వాడకం నుండి దూరంగా ఉండాలని, విద్యార్థులు తమ తల్లిదండ్రులు తమ పై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా చెడు అలవాట్లకు గురి కావద్దన్నారు. ఎవరైనా తమ ఇంట్లో కాని స్నేహితులు కానీ చెడు అలవాట్లకు గురి అవుతుంటే వెంటనే పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాల్సిందిగా తెలియజేశారు. యువత తమ భవిష్యత్తుతో పాటు తల్లిదండ్రుల జీవితాల్లో పెను విషాదాన్ని నింపుతాయి అనే నిజాన్ని మరచిపోవద్దని హితవు పలికారు. మాదక ద్రవ్యాల ఫ్రీ జిల్లాగా వనపర్తి నీ తీర్చిదిద్దాలని తద్వారా రాష్ట్రాన్ని మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్. లోక్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగినది మన భారత దేశమని అందువల్ల యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భారత దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపేందుకు యువత చేతుల్లో ఉందన్నారు.

## జోగులాంబ గద్వాల జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి



### జడ్పీ చైర్ పర్సన్ సరిత

**గద్వాల నడిగడ్డ, జూన్ 26 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడు బాధ్యతగా కృషి చేయాలని జడ్పీ చైర్ పర్సన్ సరిత పిలుపునిచ్చారు. బుధవారం మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గద్వాల కృష్ణవేణి చౌరస్తాలో మిషన్ పరివర్తన పేరుతో నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, ఎస్పీ టి .శ్రీనివాసరావుతో కలిసి జడ్పీ చైర్పర్సన్ సరిత ప్రారంభించారు. పాత బస్టాండ్ వరకు నిర్వహించిన ర్యాలీ అనంతరం ఆమె మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల నిర్మూలన కొరకు పోలీసులే కాకుండా ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా స్వీకరించి అరికట్టేందుకు కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మాట్లాడుతూ 1989 నుంచి ఈ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నామని, దీని ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ పౌరులు మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా మాదక దవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో యాంటీ నార్కోటెక్ బ్యూరో ఏర్పాటు చేసి ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ డ్రగ్స్ నివారణకు సంబంధించిన ప్రతిజ్ఞను విద్యార్థులు, అధికారులతో చేయించారు. డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలులో విజేతలుగా నిలిచిన వారికి ముఖ్య అతిథులు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఐయాం యాంటీ డ్రగ్ షోల్డర్ అనే పేరుతో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద జడ్పీ చైర్ పర్సన్ సరిత, కలెక్టర్ బి. ఎం. సంతోష్, ఎస్పీ టి .శ్రీనివాసరావు, తదితరులు సెల్ఫీలు దిగారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, అదనపు ఎస్పీ గుణశేఖర్, డి.ఎస్పీ సత్యనారాయణ పాల్గొన్నారు.

## దర్శనం కోసం ఆరాటం..!


### రేజింతల్‌కు శునకం పాదయాత్ర



**న్యాల్‌కల్, జూన్ 26 (జనంసాక్షి) :** శతకోటి జీవరాసుల్లో విశ్వసతనీయతకు పెట్టింది పేరు శునకం. నమ్ముకున్న కుటుంబం, సన్నిహితులకే కాదు తనకు ఆరాధ్య దైవాన్నీ సైతం కనులారా వీక్షించేందుకు సాహసం చేసింది ఓ శునక. వివరాల్లోకి వెళితే.. సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండల కేంద్రానికి చెందిన వడ్ల మానెప్ప, శ్రీదేవి, గోవర్ధన్ కుటుంబీకులు గత మూడున్నర సంవత్సరాలుగా ఎంతో ఇష్టంగా పెంచుకున్న బిట్టుగా పిలుచుకునే శునకం (కుక్క) వేలాది భక్తులను ఆశ్చర్యానికి గురిచేసింది. మంగళవారం అంగారక చతుర్థి సందర్భంగా న్యాల్ కల్ కు చెందిన పలువురు భక్తులు రేజింతల్ సిద్ధి వినాయకుని దర్శించుకునేందుకు పాదయాత్రకు వెళుతుండగా భక్తులతో కలిసి శునకం పాదయాత్ర గా 18 కి.మీ. మేర సిద్ధివినాయకు ఆలయానికి చేరుకుంది. ఆలయ ప్రాంగణంలోని ధ్వజస్తంభం వరకు చేరుకొని, ఆలయ ప్రాంగణంలోనే గంటల తరబడి ఉండి అనంతరం బుధవారం ఉదయం తెల్లవారు జామున్నె తిరిగి కాలినడకన న్యా ల్ కల్ కు చేరుకొని కుటుంబీకులు, గ్రామస్తులను ఆశ్చర్యానికి కృషి చేసింది. మహారాష్ట్ర కు చెందిన మరో భక్తుడు శివానంద్ 24 రోజుల పాటు సైకిల్ యాత్ర ద్వారా దాదాపు 650 కి.మీ. మేర వచ్చి సిద్ధి వినాయకున్ని దర్శించుకున్నారు.

## పంట కాలువకు మరమ్మత్తు చేపట్టి సాగు నీరందించండి

### కాచువార్ ఎంపిటిసి బలరాం రెడ్డి



**మఖ్తల్ జూన్ 26 (జనంసాక్షి) :** సంగంబండ రిజర్వాయర్ నుంచి లో లెవల్ లెఫ్ట్ కెనాల్ నుంచి సంగంబండ గ్రామ శివారులోని ఆయకట్టు భూములకు సాగునీరు అందించే పంట కాలువలో కంప చెట్లు పెరిగిపోయి రైతులకు సాగునీరు అందడం లేదని, తక్షణమే కంప చెట్లు తొలగించడంతో పాటు మరమ్మత్తులు చేపట్టి సాగు నీరందించాలని కాచ్ వార్ ఎంపిటిసి సభ్యులు జి. బలరాం రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన రైతులతో కలిసి సంగంబండ శివారులో పంట కాలువను పరిశీలించారు. సంగంబండ లో లెవల్ లెఫ్ట్ కెనాల్ దగ్గర బండను తొలగించామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ సాగునీరు అందించారో చెప్పాలన్నారు. నామమాత్రంగా పనులు చేయడంతో చివరి ఆయకట్టు భూములకు సాగునీరు పూర్తిగా అందడం లేదన్నారు. కొద్దిపాటి నీటిని విడుదల చేసి ప్రగల్భాలు పలకడం సరికాదన్నారు. తక్షణమే రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పంట కాలువ మరమ్మత్తు చేపట్టి ఆయకట్టు భూములకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.

## జీవితంపై విరక్తితో.. అనారోగ్యంతో.. రోడ్డు ప్రమాదంలో..

### వేర్వేరు ఘటనలో ముగ్గురు మృతి







**న్యాల్‌కల్, జూన్ 26 (జనంసాక్షి) :** జీవితంపై విరక్తి చెంది ఒకరు.. అనారోగ్యంతో మరొ కరు.. రోడ్డు ప్రమాదంలో మరో యువకుడు మృత్యువాత పడ్డ సంఘటన సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలంలో చోటు చేసుకుంది. కుటుంబీకులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని హద్నూర్ గ్రామానికి చెందిన బసంత్ కుమారుడు రాఘవేందర్ (25) జీవితంపై విరక్తి చెంది బుధవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మరో సంఘటనలో బీదర్ జిల్లా, అల్మాస్పూర్ గ్రామానికి చెందిన గాళ్ళప్ప కుమారుడు రాకేష్ (20) ద్విచక్ర వాహనంపై చికెన్ మాంసం కొనేందుకు న్యాల్ కల్ మండలంలోని హుస్సేన్ నగర్ గ్రామంలో చికెన్ కొనుగోలు చేసి తిరిగి వెళుతుండగా ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనం దిక్కునడంతో తీవ్ర గాయాలై మృతి చెందాడు. మరో సంఘటనలో తీవ్ర అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో పుల్కల్ మండలం ఇటికాల్ గ్రామానికి చెందిన లక్ష్మి, రామ్ రెడ్డి దంపతులు గత కొంతకాలంగా న్యాల్ కల్ లో నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్నారు. బుధవారం ఉదయం రామ్ రెడ్డి అనారోగ్యంతో మనస్థాపానికి గురై గ్రామంలోని ఓ వ్యవసాయ పొలంలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు కొనుకున్నాడు. ఆయా కుటుంబీకులు బసంత్, గల్లప్ప, లక్ష్మీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై రాము నాయుడు తెలిపారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మూలిద్దాం

## ఎస్సై సురేష్ గౌడ్




**మల్దకల్, జూన్ 26(జనంసాక్షి) :** జోగులంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని బుధవారం ఇంటర్ నేషనల్ డ్రగ్స్ డే సందర్భంగా జిల్లా SP ఆదేశాల మేరకు..మల్దకల్ ఎస్సై సురేష్ గౌడ్ అధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులతో యువతతో..డ్రగ్స్ తరిమికొడదాం యువతను కాపాడుదాం,మత్తు మందుకు నువ్వు బానిస అయితే చావు నీకు దగ్గరైతది, డ్రగ్స్ నిర్మూలన మన అందరి బాధ్యత,నూరేళ్ల జీవితాన్ని మత్తులో ముంచకు కుటుంబాన్ని రోడ్డున పడవేయకు,నీజీవిత గమ్యాన్ని నూరేళ్ల జీవితాన్ని మత్తు మందుకు తాకట్టు పెట్టకు, డ్రగ్స్ మహమ్మారిని తరిమేద్దాం డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం అని విద్యార్థులతో స్లొకన్స్ ఇస్తూ మల్దకల్ చౌరస్తా నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు..ఈకార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ నరసింహులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రామాంజనేయులు గౌడ్, లెక్చరర్స్ గోవర్ధన్ శెట్టి, భాగ్యలక్ష్మి,తిమోతి, జయరామ్,అహమ్మద్, దేవసేనా రెడ్డి,విద్యార్థులు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన జూపల్లి ముఖ్య అనుచరుడు ఎండి అజార్



**వీపనగండ్ల జూన్ 27 (జనం సాక్షి) :** కొల్లాపూర్ పట్టణంలో నుండి 11 వ వార్డు ఇంచార్జ్ రమేష్ మరియు 15 వ వార్డు ఇంచార్జ్ వంగ రాజశేఖర్ గౌడ్, బిజ్జా నిరంజన్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అనుచరులు ఎండి అజార్ 11 వ వార్డులో చనిపోయిన చోటి దశ దిన కార్యక్రమానికి తన వంతుగా 5000 రూపాయల ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మోజర్ల గోపాల్, మహేష్ గౌడ్, శివ, బిజ్జ కృష్ణ మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమచేయండి

## రాబర్ట్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు



**ఆత్మకూర్ (జనం సాక్షి) :** వానాకాలం సీజన్ ప్రారంభం అయి రైతాంగం మొత్తం వ్యవసాయ పనులలో బిజీగా వున్నారని, రైతుల పెట్టుబడికి ప్రభుత్వం ఇస్తానన్న రైతు భరోసా నిధులను వెంటనే ఇవ్వాలని అన్నారు. ఆయన ఈ రోజు ఆత్మకూరు మండల కేంద్రంలో మాట్లాడుతూ, సీజన్ ప్రారంభం అయి వ్యవసాయ పనులు ముమ్మరంగా నడుస్తున్న తరుణం లో, రైతు భరోసా ఎవ్వరికి ఇవ్వాలి,ఏ విదంగా ఇవ్వాలి,అని అభిప్రాయ సేకరణ పేరుతో,సమయానికి రైతు భరోసా నిధులు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెట్టటం సరికాదని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో రైతాంగానికి ఇచ్చిన హామీకీ అనుగుణంగా ఎకరాకు 7500 రూపాయల చొప్పున రైతుల ఖాతాలలో జమ చేసి ఆదుకోవాలని అయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# బ్లూమ్స్ స్కూల్‌ను ప్రారంభించిన డైరెక్టర్ సంజీవరెడ్డి



**గద్వాల నడిగడ్డ, జూన్ 26 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో బెటర్ లైఫ్ మోడల్ స్కూల్ సారథ్యంలో నూతనంగా నిర్మించిన బెటర్ లైఫ్ బ్లూమ్స్ స్కూల్ ను పాఠశాల డైరెక్టర్ సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాలమైన తరగతి గదులతో పాటు చిన్నారులకు సులభ రీతిలో అర్థమయ్యేటట్లు నిష్ణాతులైన ఉపాధ్యాయులతో విద్యను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనతి కాలంలోనే పాఠశాల విద్యాబోధనపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆదరాభిమానాలు పొందడం వల్ల నిర్ణీత అడ్మిషన్లు స్వల్ప వ్యవధిలోనే పూర్తయ్యాయన్నారు.

# పర్యావరణ పాదయాత్రకు మద్దతుగా మొక్కలు నాటిన బీజేపి



**వనపర్తి, జూన్26 (జనంసాక్షి):** పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రజలను చైతన్యవంతం చేయడానికి స్నేక్ సొసైటీ అద్యక్షుడు కృష్ణ సాగర్ చేస్తున్న పాదయాత్ర బుధవారం వనపర్తికి చేరుకున్న సందర్భంగా పట్టణ బీజేపీ అద్యక్షుడు బచ్చు రాము అధ్వర్యంలో పలు చోట్ల మొక్కలు నాటారు. పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము కృష్ణసాగర్ కి సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 22వ తేదీ నుండి కార్యక్రమం మొదలు పెట్టి, గద్వాల -జోగులాంబ జిల్లా అల్లంపూర్ నుండి వనపర్తి మీదుగా హైదరాబాదు వరకు పాదయాత్రగా చెట్లు నాటడం కార్యక్రమం చేపట్టినారు. ఈ కార్యక్రమంలో గోనూరు యాదగిరి, వనపర్తి జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు ప్రవీణ్, బిజెపి వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి విజయ్ సాగర్, సోషల్ మీడియా కన్వీనర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# అధిక ఫీజులు వసూలు చేయవద్దు

## ధర్మసమాజ్ పార్టీ మక్తల్ నియోజకవర్గ నాయకులు అడ్వకేట్ దశరథ్ కుమార్



**మక్తల్ జూన్ 26 (జనంసాక్షి) :** ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేయవద్దని ధర్మ సమాజ్ పార్టీ మక్తల్ నియోజకవర్గం నాయకులు అడ్వకేట్ దశరథ్ కుమార్ డిమాండ్ చేశారు. మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నడుస్తున్నటువంటి ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే నియమించి నాణ్యమైన విద్యను అందించే విధంగా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. పాఠశాలలో అహ్లాదకర వాతావరణం కలిగి ఉండాలని, ఆడుకోవడానికి పాఠశాల ఆవరణంలో ఆట స్థలం ఉండాలన్నారు. అలాగే విద్యా హక్కు చట్టం ప్రకారం అన్ని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో 25% సీట్లను ఎస్సీ, ఎస్టీ, అణగారిన వర్గాల పిల్లలకు కేటాయించాలని డిమాండ్ చేశారు.

# పాము కాటుతో అమ్మాయి మృతి



**శ్రీరంగాపూర్, జూన్ 26 (జనంసాక్షి) :** శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి చెందిన తెలుగు రాజు కూతురు బిందు అనే అమ్మాయి గత కొన్ని రోజుల క్రితం పాము కాటు గురి అయ్యి హైదరాబాదులోని నీలోఫర్ హాస్పిటల్ లో వైద్యం తీసుకుంటూ నిన్న ఉదయం మరణించడం జరిగినది. బుధవారం రోజున బిందు ఇంటికి వెళ్లి అమ్మాయి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన శ్రీరంగాపూర్ జడ్పిటిసి డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా అమ్మాయి ఆరోగ్యం గురించి ఫోన్ ద్వారా అడిగి తెలుసుకుంటే బాగుంది అన్నారు . హఠాత్తుగా నిన్న ఉదయం ఫోన్ చేసి చనిపోయిందని చెప్తే ఎంతో బాధకు లోనయ్యానని అన్నారు. కుటుంబానికి నేను మరియు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వారితో పాటు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు విష్ణు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కుమ్మరి గోవిందు మండల రైతు కమిటీ అధ్యక్షుడు రాముడు పట్టణ కాంగ్రెస్ నాయకులు మద్దిలేటి రామరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పాఠశాలల బంద్ విజయవంతం



**మఖ్తల్ జూన్ 26 (జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో వసూలు చేస్తున్న ఫీజులను నియంత్రించాలని,అలాగే విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలలను బంద్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకులు వినయ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులు లేని కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితి సకాలంలో పాఠ్యపుస్తకాలు పంపిణీ జరగక విద్యార్థులు విద్యకు దూరం కావాల్సి వస్తుంది అని తెలిపారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో లక్షలకు లక్షలు ఫీజులు దండుకుంటున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రైవేటు పాఠశాలలను వ్యాపార కేంద్రాలుగా మారుస్తూ (పుస్తకాలు,యూనిఫామ్ ,బెల్ట్ టై) వంటి అమ్ముకుంటూ విచ్చలవిడిగా రాజ్యం ఏలుతున్నారని పలుమార్లు పుస్తకాలు అమ్ముతున్నారని ఆధారాలతో ప్రత్యక్షంగా అధికారులకు పట్టించిన నామమాత్రపు చర్యలు తీసుకుని ప్రవేట్ యాజమాన్యాలు ఇచ్చే సొమ్ముకు అమ్ముడుపోతున్నారు. ఇకనైనా జిల్లా విద్యాధికారి మొద్దు నిద్ర వీడి విద్యార్థులకు న్యాయం చేయాలని వార్తలు. అలాగే అనుమతి లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకొని నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలకు గుర్తింపును రద్దు చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందన్నారు. అదేవిధంగా మెగా DSC ద్వారా అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది సత్వరమే భర్తీ చేయాలని అలాగే ప్రైవేట్ పాఠశాలలో 25% పేద మధ్య తరగతి విద్యార్థులకు కేటాయించాలి. ఫీజులు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూలై 3న డీఎంఈ కార్యాలయ ముట్టడి

## టీ. మెడికల్ వర్కర్స్ యూనియన్ పిలుపు




వనపర్తి, జూన్26 (జనం సాక్షి) : ఆసుపత్రి కార్మికుల వేతనాల పెంపు తదితర డిమాండ్ల సాధన కోసం జూలై 3 తేదీన హైదరాబాద్ లోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడుకేషన్ కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి ప్రభుత్వ ఆసుపత్రుల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి .సురేష్ పిలుపునిచ్చారు .బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆవరణలో కార్మికుల హమావేశం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పారదర్శకంగా అందడం లేదని, ఇందులో కాంట్రాక్టర్ల చేతివాటంతో కార్మికులు తీవ్రమైన ఆర్థిక దోపిడీకి గురవుతున్నారని అన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం ప్రతి కార్మికునికి 15600 రూపాయల నుండి పిఎఫ్, ఈఎస్ఐ కటింగ్స్ పోను 13600 రూపాయలు నేరుగా కార్మికుని ఖాతాలో జమ కావలసి ఉందని, ఇదే జీవో 60 కింద ప్రభుత్వ వైద్య రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి అమలవుతున్న థర్డ్ పార్టీ ఏజెన్సీ కింద పనిచేస్తున్నప్పటికీ పారిశుద్ధ్య, పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు మాత్రం అమలు కాకపోవడం శోచనీయ మన్నారు. అప్పటి డిఎంఈ కాంట్రాక్టర్లకు దోచి పెట్టే విధంగా దొడ్డి దారిన తప్పుడు సర్కులర్ విడుదల చేసి కార్మికులను తీవ్రమైన అన్యానికి గురి చేశారని అన్నారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26 వేలకు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. వైద్య, విద్యా సంచాలకులు కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి ఆసుపత్రి కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వనపర్తి జిల్లా సహాయ కార్యదర్శి జి. గోపాలకృష్ణ, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి జిల్లా నాయకులు ఎస్. దేవానంద్, ఎంసిఎచ్ విభాగ కార్మికులు మోహన్ నాయక్,అనిల్, భరత్,రవి,ఆంజనేయులు,మహేష్, ఉష, లక్ష్మి,కవితా రాణి, నాగమణి, ప్రేమకుమారి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ



కంగ్టి జూన్ 26 (జనం సాక్షి) : కంగ్టి మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో ఆయా పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ చేశారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు యూనిఫామ్ తీసుకెళ్లి విద్యార్థులకు అంద జేయనున్నారు. ఈ సందర్భంగా మండల సమైక్య అధ్యక్షురాలు అల్లూరి మహానంద పర్యవేక్షణలో మండలంలోని నాగూర్ (కే) నాగూర్ (బి) భీమ్రా గ్రామాల హెచ్ఎంలు విట్టల్ రావు, స్వామి తమ పాఠశాల సంఖ్య విద్యార్థుల యూనిఫామ్ బట్టల జతను తీసుకున్నారు. ఐకెపి సీసీలు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనను అరికట్టాలి

## వెల్దుర్తి ఎస్ఐ నవతా గౌడ్



వెల్దుర్తి జూన్ 26 (జనంసాక్షి) మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎస్సై నవత గౌడ్, మండల విద్యాధికారి యాదగిరి ఆధ్వర్యంలో విద్యార్థులచే మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద మానవహారం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రజలకు మాదకద్రవ్యాల వల్ల జరిగే అనర్థాలను వివరించారు. మాదకద్రవ్యాలు వాడడం వల్ల అనారోగ్యాల పాలై ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని అంతేకాకుండా వారి కుటుంబాలు రోడ్డున పడ్డారని మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు

# తూప్రాన్ అభివృద్ధికి కృషి



తూప్రాన్ జూన్ 26 (జనంసాక్షి) : తూప్రాన్ మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తానని తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ జ్యోతి కృష్ణ తెలిపారు మున్సిపల్ పరిధిలోని 12 వార్డ్ లోని మహంకాళి వీధిలో నూతనంగా సిసి రోడ్ ప్రారంభం అనంతరం మున్సిపల్ కార్యాలయంలో సోలార్ కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు తూప్రాన్లు నెలకొన్న సమస్యలను పెద్ద ప్రాతిపదికన పరిష్కరిస్తానని తెలిపారు వార్డులలో ఎలాంటి ఏ సమస్యలున్నా తనకు తెలిపాలని చిన్న చిన్న పనులను గుద్ద ప్రాతిపదికన చేసినట్లు ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ కౌన్సిలర్స్ రవి గుప్త శ్రీశైలం గౌడ్ ,రఘుపతి రాజు ,నర్సోజి ,మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్ మేనేజర్ రఘువరన్ రమేష్ ,దుర్గయ్య జూనియర్ అసిస్టెంట్, కాంగ్రెస్ నాయకులు పిఎసిఎస్ వైస్ చైర్మన్ దీపక్ రెడ్డి పాల్గొన్నారు,

# యువత మద్యపానానికి డ్రగ్స్‌కి దూరంగా ఉండాలి : ఎస్సై రంజిత్ రెడ్డి




కొడిపల్లి, జూన్ 26 (జనంసాక్షి) : మెదక్ జిల్లా కొడిపల్లి లో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని బుధవారం కొడిపల్లి మండల కేంద్రంలో స్థానిక ఎస్సై రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి కొడిపల్లిలో పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి కొడిపల్లి బస్టాండ్ వద్దకు చేరుకొని, విద్యార్థులకు మదకద్రవ్యాల గురించి డ్రగ్స్ గురించి వివరిస్తూ విద్యార్థులు చదువుకునే వయసులో తెలిసి తెలియక మద్యపానానికి డ్రగ్స్ కి అలవాటు పడకుండా ఉండాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మదకద్రవ్యాలు ఆల్ల జోలం కలిపిన కళ్ళు, బీడీలు సిగరెట్లు, యువతను బానిసలుగా చేస్తుందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కొడిపల్లి స్థానిక ఎస్సై రంజిత్ రెడ్డి పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి



తూప్రాన్ జూన్ 26( జనం సాక్షి): డ్రగ్స్ రహిత రాష్ట్రం గా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి తెలిపారు అంతర్జాతీయ ఆంటీ డ్రగ్స్ దినోత్సవ సందర్భంగా తూప్రాన్ పోలీస్ స్టేషన్ నుండి నర్సాపూర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి విద్యార్థులు యువకులచే డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రమాణం చేయించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ఎక్కడైనా డ్రగ్స్ కు అలవాటు పడిన వాడిన విక్రయిస్తున్న రవాణా చేస్తున్న ఎలాంటి సమాచారం అయినా పోలీసులకు తెలుపాలని వారి పేరు గోప్యంగా ఉంచుతామని తెలిపారు డ్రగ్స్ వాడటం వల్ల కుటుంబాన్ని నాశనం చేస్తుందని డ్రగ్స్ కు దూరంగా ఉండాలనియువతను కోరారు నేటి యువత దేశానికి భవిష్యత్తు అని యువత డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడాలని కోరారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు దుర్వినియోగం పై జరుగుతున్న పోరాటం లో క్రియాశీల భాగస్వామిని అవుతానని , డ్రగ్స్ వాడకం వలన కలిగే దుష్పరిణామాల గురుంచి సంపూర్ణ అవగాహన కలిగి ఉండి, నాతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ భారిన పడకుండా కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీస్ కు తెలియచేస్తానని, డ్రగ్ రహిత జీవన శైలిని అనుసరిస్తానని, డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామినౌతానని , ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి తాసిల్దార్ విజయలక్ష్మి ఎస్ఐ శివానందం మున్సిపల్ చైర్మన్ జ్యోతి కృష్ణ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ కమిషనర్ ఖాజామీజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి




తూప్రాన్ జూన్ 26( జనం సాక్షి): ప్రతి ఒక్కరు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని వాటి వల్ల జీవితంతో పాటు కుటుంబం నాశనం అవుతుందని మనోహర్ బాబు ఎస్ఐ కరుణాకర్ రెడ్డి తెలిపారు మనోహరాబాద్ మండలంలోని కాళ్లకల్లు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించి విద్యార్థులు యువకుల చే డ్రగ్స్ కు దూరంగా ఉంటామని ప్రమాణ స్వీకారం చేయించారు దక్ష ఎక్కడైనా విక్రయించిన అమ్మిన రవాణా చేసిన ఎలాంటి సమాచారం ఉన్న తమకు ఫోన్ ద్వారా తెలపాలని అన్నారు డ్రగ్స్ ను నియంత్రించే బాధ్యత ప్రతి ఒక్క యువకుని పైన ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు యువకులు పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

# మత్తు పదార్థాలకు బానిస కావొద్దు : ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్




దౌల్తాబాద్ జూన్ 26(జనం సాక్షి ) : గంజాయి, మత్తు పదార్థాలకు బానిస కావొద్దని ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ అన్నారు. మాదకద్రావ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం విద్యార్థులకు కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. మత్తుకు దూరంగా ఉండాలని, మంచిగా చదివి ఉన్నత స్థాయికి వెళ్లాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్,ఏఎస్ఐ సాయిలు ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### హుస్నాబాద్ ఏసీపీ వాసాల సతీష్

### చేర్యాలలో విద్యార్థులు పోలీసులు భారీ ర్యాలీ



**చేర్యాల (జనంసాక్షి) జూన్ 26 :** మాదకద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా బుధవారం చేర్యాల మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా నుండి హనుమాన్ టెంపుల్ మీదుగా మార్కెట్ నుండి చేర్యాల పోలీస్ స్టేషన్ వరకు విద్యార్థులతో కలిసి పోలీసులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏసీపీ సతీష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఎస్సై దామోదర్, మద్దూర్ ఎస్.ఐ ఎస్ కే. యోనోస్ అలీ, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యసనాలకు దూరంగా ఉండాలి : కోహీర్ ఎస్సై కృష్ణయ్య



**కోహీర్ జూన్ 26 (జనంసాక్షి) :** విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉంటూ సమాజానికి, దేశానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చి దిద్దబడాలని ఎస్సై కృష్ణయ్య పేర్కొన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కోహిర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కళాశాల ఆవరణలోకి మాదక ద్రవ్యాలు ప్రవేశించకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానాస్పద స్థితిలో కొత్త వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం పట్టణ ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, పోలీసులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

### మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్



**మహబూబ్‌నగర్ బ్యూరో (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి సాధ్యమని మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు . బుధవారం పట్టణంలోని 22వ వార్డు మినీ ట్యాంక్ బండ్ దగ్గర సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు . ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి , స్థానిక కౌన్సిలర్ రాష్మితా ప్రశాంత్ , కౌన్సిలర్ లు రామాంజనేయులు, గిరిబాబు , ఏఈ , సానిటరీ వర్క్ ఇన్స్పెక్టర్ , కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు .

# జులై 4న ముగియనున్న జడ్పిటిసి,మండల పరిషత్ అధ్యక్షుడు పదవీకాలం




**మల్దకల్ (జనంసాక్షి)** వచ్చేనెల నాలుగో తేదీన మండల జడ్పిటిసి మండల పరిషత్ అధ్యక్షుల పదవీకాలం ముగియనున్నది. మండలంలో ఇప్పటికే సర్పంచుల పదవీకాలం ఫిబ్రవరి నెలలో ముగిసిపోయింది. గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించే అవకాశం లేదని,బీసీ జనగణన తర్వాతే గ్రామపంచాయతీ, ఎంపిటిసి,జడ్పిటిసి ఎన్నికలు నిర్వహించేందుకు ప్రయత్నిస్తుంది.ఒకవైపు వచ్చే అక్టోబర్ నెలలోఎన్నికలు నిర్వహించేందుకు ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ ఆధారంగానే ఎన్నికలకు వెళ్లాలని ఆలోచిస్తుంది.గత ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న గ్రామపంచాయతీ ప్రాదేశిక స్థానాలు రిజర్వేషన్లు పది సంవత్సరాలు వర్తించేలా చట్టం రూపొందించి అమలు చేసింది.దాన్ని రద్దుచేసి కొత్తగా రిజర్వేషన్లు ప్రక్రియ చేపడతారా...? పాత విధానాన్ని అమలు చేస్తారా? అన్న దానిపై కూడా స్పష్టత రావాల్సి ఉంది. జడ్పిటిసి మండల పరిషత్ అధ్యక్ష పదవి కాలం వచ్చేనెల ముగియను ఉండడంతో ప్రజా ప్రతినిధుల పదవి కాలం పొడిగిస్తారా...? ప్రత్యేక పాలన పాలన అధికారులను నియమిస్తారా? అన్న దానిపై కూడా ప్రభుత్వం నుండి స్పష్టత రావాల్సి ఉంది. మండలంలో బిఆర్ఎస్ నుండి ఎంపీపీ, జడ్పిటిసి గెలుపొంది కొనసాగుతున్నారు. కొంతమంది ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీలో తీర్థం పుచ్చుకున్నారు.వీటికి కూడా ప్రత్యేక అధికారులు నియామకం చేస్తే వచ్చే అక్టోబర్ నెలవరకు ఇంకా స్థానిక సంస్థలు ఎన్నికలు ఉండే అవకాశం లేదని అధికారులు అంటున్నారు.ఇంకా ఎనిమిది రోజులు మాత్రమే పదవీకాలం ముగుస్తుంది.

# కెవిపిఎస్ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి



**పుల్కల్ జూన్ 26 (జనంసాక్షి) :** వచ్చేనెల 6 7 తేదీలలో జరగబోయే కెవిపిఎస్ ఉద్యమ చైతన్య శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం నాడు చౌటకూర్ మండలం లింగంపల్లి గ్రామంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి అశోక్ కరపత్రాన్ని విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొనే కార్యకర్తలకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు రాజ్యాంగ రక్షణ కోసం రిజర్వేషన్ల అమలు కోసం పోరాటాలు నిర్వహిస్తామన్నారు కావున రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు జిల్లా కమిటీ సభ్యులు గంగారాం ఆయా గ్రామాల కెవిపిఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందించాలి

### ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి



**వెల్దుర్తి (జనంసాక్షి) :** ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్దుర్తి ఎంపీపీ హనుమన్న గారి సరూప నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం వెల్దుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు ఆస్పత్రి సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందిస్తున్నారని ఆమె తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యులు అందుబాటులో ఉంటున్నారని నిరంతరం వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో నుంచి వచ్చే ప్రజలకు అందుబాటులో వైద్యం ఉంది కాబట్టి ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఆస్పత్రిలో సరైన సిబ్బంది అందుబాటులో ఉన్నారని సకాలంలో స్పందిస్తూ రోగులకు సేవలు అందిస్తున్నారని ఆమె తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారు

# 12 వార్డులో అండర్ డ్రైనేజీ పనులకు భూమిపూజ



**జోగిపేట, జూన్26 (జనంసాక్షి) :** అందోల్ జోగిపేట మున్సిపల్ పట్టణంలో 12వ వార్డులో రూ. 8 లక్షల నిధులతో చేపట్టే అండర్ డ్రైనేజ్ పనులకు వార్డు కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు (నాని) భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నాగరాజు మాట్లాడుతూ 12వ వార్డులో 14వ ప్రణాళిక సంఘం నిధుల నుండి రూ. 8 లక్షలతో ఈ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు చేపడుతున్నమన్నారు. 12వ వార్డును పట్టణములో ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతాను, వార్డు ప్రజలకు నిరంతరమూ అందుబాటు వుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్. తిరుపతి, మాజీ కౌన్సిలర్ శరత్ బాబు,12వ వార్డు ప్రజలు ఊస నాగరాజ్, శ్రీశైలం, పిరగారి ప్రభు, డాకూరీ పాపయ్య, మల్లేశం, వెంకటేశం , రాజు, యాదగిరి, శ్రీనివాస్, విఠల్ శివకళ, పద్మ,తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం



**హత్నూర : జూన్ 26 (జనంసాక్షి) :** మండల కేంద్రమైన హత్నూర గ్రామ పంచాయతీ ఆవరణలో బుధవారం అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ–హైదరాబాద్ లోని నానక్ రామ్ గూడ శంకర ఆసుపత్రి వారు సంయుక్తంగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా కొనసాగింది.సుమారు 4వందల మంది దృష్టి లోపం ఉన్నవారు శిబిరానికి హాజరై వైద్య పరీక్షలు పొందారని అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ అద్యక్షుడు బి.వి.శివశంకర్ రావు అన్నారు.కంటి పరీక్షలు చేసుకున్నవారిలో 45 మందికి ఆపరేషన్ అవసరం కాగా అందులో 15 మంది కంటి ఆపరేషన్ చేసుకోవడానికి ముందుకొచ్చారని ఆయన తెలిపారు. వారికి ఉచితంగా బస్సు సౌకర్యం,భోజన సదుపాయంతో పాటు ఆపరేషన్ చేయించడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో శంకర ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ విజయ్, వైద్యులు షాహద్, జస్లిన్, నాయకులు పండుగ రవికుమార్, మాణిక్య రెడ్డి,శ్రీకాంత్ రావు, పాషా,మాజీ జెడ్పిటిసి మైసగళ్ళ ఆశయ్య, గొల్ల యాదయ్య,ఆకుల మానయ్య,నీరుడి యాదగిరి, మన్నె యాదగిరి, ఎల్లయ్య, కాజా, జహీర్, వినోద్ కుమార్, దశరథ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం ర్యాలీ




**కల్హేర్, జూన్ 26 (జనంసాక్షి) :** మండల కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ మత్తు మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సదాశివపేట ఎస్సై వేంకటేశం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో స్థానిక పోలీస్ స్టేషన్ ప్రతిజ్ఞ నిర్వహించారు.

# మెడికల్ షాపులపై జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు దృష్టి పెట్టాలి

## సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు సయ్యద్ యూసుఫ్

**గద్వాల నడిగడ్డ, జూన్ 26 (జనంసాక్షి) :** గద్వాల పట్టణంలోని ప్రయివేటు ఆస్పత్రులకు సంభందించిన మెడికల్ షాపు ల పనితీరుపై సయ్యద్ యూసూఫ్ సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు తీవ్రంగా కోపోద్రిక్తులై ఆవేదన వ్యక్తం చేశారు.ప్రయివేటు ఆస్పత్రిలో వుండే మెడికల్ షాప్ లోనే రోగులు మందులు కొనలనా ? అట్లా కొనాలని మీతో ప్రజలు తీర్మానం చేసుకున్నారా ? వారికంటూ స్వేచ్చలేదా? బయటి మెడికల్ షాపు లో మందులు కొనడానికి అర్హతలేదా ? బయట తెచ్చిన మందులు మీ ప్రయివేట్ ఆస్పత్రిలో పనిచేయవా ? ఎందుకు ప్రయివేటు ఆస్పత్రి డాక్టర్లు,సామాన్య ప్రజలపై మీ దోపిడీ? అంటూ సయ్యద్ యూసుఫ్ గద్వాల సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు ప్రయివేట్ ఆస్పత్రి తీరుపై మండి పడ్డారు. సమాజంలోని ఎందరో పేదరికానికి చెందిన రోగులు మీ ప్రయివేటు ఆస్పత్రిని నమ్ముకొని వస్తే మీ ఆస్పత్రి లో ట్రీట్ మెంట్ చేయించుకున్న తర్వాత మీ మెడికల్ షాప్ లోనే మందులు కోనాలనే గ్యారంటీ వుందా ? ఇలా చాలా ప్రయివేట్ ఆస్పత్రిలో ఈ విధానం నడుస్తుంది. అంటే బయట తీసుకొచ్చిన మందులు రోగికి పనిచెయ్యవా? బయటి మెడికల్ షాపు వాళ్ళు 10 శాతం నుండి 20శాతం వరకు తక్కువ ధరలకు మందులు ఇస్తుంటే,మీరేమో మీ ప్రయివేటు మెడికల్ షాపు లోనే కోనాలంటూ ఆర్డర్లు ఇస్తున్నారు.మరి మీ మెడికల్ షాప్ లో ధరలను,బయటి మెడికల్ షాపు ల ధరలను ఒకసారి క్షుణ్ణంగా పరిశీలించండి ఓ ప్రయివేటు డాక్టర్లు అని ఆవేదనతో అన్నారు. దయచేసి జిల్లా కలెక్టర్ కానీ జిల్లా ప్రజా ప్రతినిధులు కానీ ఈ అంశంపై దృష్టి పెట్టిన పేదవారికి సరియైన ధరలకు మందులు అమ్మేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి : ఎస్సై చంద్రకాంత్

**మానవపాడు,జూన్ 26 (జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా మానవ-పాడు మండల కేంద్రంలో,అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా..బుధవారం పోలీసుశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులచే ర్యాలీ, అవగాహన సదస్సు నిర్వహించారు. మానవపాడు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులచే , పోలీసుశాఖ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ దగ్గర అవగాహన సదస్సు, ర్యాలీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శివప్రసాద్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన మొదటి విడత అంగన్వాడి శిక్షణా తరగతులు



**మల్దకల్ జూన్ 26 (జనంసాక్షి)** మల్దకల్ ప్రాజెక్ట్ పరిధిలోని బుధవారము రైతు వేదిక భవనం,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి బ్యాచ్ లో రెండు టీమ్స్ లలో ఉన్న అంగన్వాడీ టీచర్లకు మూడు రోజుల పాటు జరిగిన శిక్షణ తరగతులు ముగిశాయి. ఈ మూడు రోజుల శిక్షణలో ఆట పాటలతో కృత్యాలు, సృజనాత్మక కార్యక్రమాలు, గ్రూప్ డిస్కషన్, ప్రకృతి సందర్శన నిర్వహణ,పూర్వ గణిత భావనలను నేర్పించే విధానాలు,ఈసీసీఈ డే ప్రాముఖ్యత నిర్వహణ, బాలమేళ నిర్వహణ,వంటి సరళీకరించిన పూర్వ ప్రాథమిక విద్య పాఠ్యాంశాల పై శిక్షణ పూర్తి చేసుకోవడం జరిగింది. రెండవ బ్యాచ్ 27,28,29, తేది లలో ట్రైనింగ్ కొనసాగుతున్నాయని సిడిపిఓ కమలాదేవి తెలియజేశారు. సూపర్వైజర్లు నాగరాణి, వెంకటేశ్వరీ,యామిని, వాసంతి, తెల్లమ్మ, శశికళ తదితరులు పాల్గొన్నారు.

## గిరిధర్ రెడ్డికి ఘన సన్మానం



**న్యాల్‌కల్, జూన్ 26 (జనంసాక్షి):** తెలంగాణ చిత్ర పరిశ్రమల అభివృద్ధి చైర్మన్ గిరిధర్ రెడ్డికి బుధవారం ఘనంగా సన్మానించారు. ఇటీవల అమెరికాలోని వివిధ చిత్ర పరిశ్రమ, వ్యాపార, విద్య, స్వచ్ఛంద సంస్థలను నేరుగా పరిశీలించి తన సొంత ప్రాంతమైన జహీరాబాద్ కు విజయవంతంగా వచ్చిన సందర్భంగా వారి వ్యక్తిగత నివాసంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, వ్యక్తిగత అభిమానులు కలిసి సత్కరించారు. కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు ఆజాం పాటిల్, మహ్మద్ షకీల్, యూనస్, రియాజ్, రాజేష్, తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు.

# డ్రగ్ రహిత సమాజమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలి

## లింగాల ఎస్ఐ. జగన్ మోహన్ యాంటీ డ్రగ్ సోల్జర్‌గా యువత అక్రమ రవాణాలను వ్యతిరేకించాలి




**లింగాల, జూన్ 26 ( జనం సాక్షి) :** నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలంలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకై ప్రజలందరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని లింగాల ఎస్ఐ జగన్మోహన్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించినారు. లింగాల ఎస్ ఐ జగన్మోహన్ మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి వలన యువత పెడదారి పడుతుందని ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న గంజాయి, డ్రగ్స్,మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. మాదక ద్రవ్య వ్యతిరేక దినం కావున తెలంగాణ డిజిపి, నాగర్ కర్నూల్ ఎస్పీ ఆదేశాల మేరకు లింగాల మండలంలోని హెడ్ క్వార్టర్ లో సోషల్ వెల్ఫేర్ విద్యార్థులు మరియు ప్రజా ప్రతినిధులు యువకులు అందరు కలిసి లింగాల పోలీస్ స్టేషన్ నుంచి ర్యాలీగా బయలుదేరి లింగాల లోకల్ లో వివిధ కామెంట్ తిరిగి ఏకలవ్య గ్రామ్ దగ్గర మనోహరం చేపట్టి ప్రతి ఒక్కరు కూడా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండమని ప్రతిజ్ఞ చేయనైనది.

## ముగిసిన మొదటి విడత అంగన్వాడి శిక్షణా తరగతులు

**మల్దకల్ జూన్ 26 (జనంసాక్షి)** మల్దకల్ ప్రాజెక్ట్ పరిధిలోని బుధవారము రైతు వేదిక భవనం,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి బ్యాచ్ లో రెండు టీమ్స్ లలో ఉన్న అంగన్వాడీ టీచర్లకు మూడు రోజుల పాటు జరిగిన శిక్షణ తరగతులు ముగిశాయి. ఈ మూడు రోజుల శిక్షణలో ఆట పాటలతో కృత్యాలు, సృజనాత్మక కార్యక్రమాలు, గ్రూప్ డిస్కషన్, ప్రకృతి సందర్శన నిర్వహణ,పూర్వ గణిత భావనలను నేర్పించే విధానాలు,ఈసీసీఈ డే ప్రాముఖ్యత నిర్వహణ, బాలమేళ నిర్వహణ,వంటి సరళీకరించిన పూర్వ ప్రాథమిక విద్య పాఠ్యాంశాల పై శిక్షణ పూర్తి చేసుకోవడం జరిగింది. రెండవ బ్యాచ్ 27,28,29, తేది లలో ట్రైనింగ్ కొనసాగుతున్నాయని సిడిపిఓ కమలాదేవి తెలియజేశారు. సూపర్వైజర్ లు నాగరాణి, వెంకటేశ్వరీ, యామిని, వాసంతి,తెల్లమ్మ,శశికళ తదితరులు పాల్గొన్నారు.

## పది నెంబర్ ప్లేట్లు లేని ద్విచక్ర వాహనాలు సీజ్



**మక్తల్ జూన్ 26 (జనంసాక్షి) :** మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పది నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలను మక్తల్ సీఐ చంద్రశేఖర్ యస్ ఐ భాగ్యలక్ష్మి రెడ్డి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అ వాహనాలను సీజ్ చేసినారు సరైన పత్రాలు నెంబర్ ప్లేట్ లేకుండా తిరిగితే కఠిన చర్యలు తప్పవని మైనర్ పిల్లలకు వారి తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని ఈ సందర్భంగా తెలిపారు.

## రాయిలపూర్ ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన



**కౌడిపల్లి (జనంసాక్షి)** జూన్ 26 : మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని రాయలపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని, ప్రధానోపాధ్యాయురాలు లవీన జ్యోతి ఆధ్వర్యంలో ఉపాధ్యాయుడు జగదీశ్వర్, కృష్ణమూర్తిలు,విద్యార్థిని విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే దుష్ఫలితలపై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్, కృష్ణమూర్తిలు మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరిత, కవిత, కృష్ణవేణి, దీపిక, లక్ష్మీనారాయణ, పిఈటి కృష్ణగౌడ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలు వాడితే కుటుంబాలు విచ్ఛిన్నం




**చిన్నశంకరంపేట జూన్ 26 (జనంసాక్షి) :** మాదక ద్రావ్యల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్సై నారాయణ తెలిపారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో స్థానిక బస్టాండ్ వరకు ఎస్సై ర్యాలీ నిర్వహించారు. ఎస్సై నారాయణ ,విద్యార్థిని, విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలు దాని నివారణ మార్గాల పైన వ్యాసరచన పోటీలు, ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలకు ఎవరు కూడా బానిస కావద్దని చాలా ప్రమాదమని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## ఎల్లమ్మ, మైసమ్మ తల్లుల ఆశీర్వాదంతో
# ప్రజలందరూ సుఖ సంతోషాలతో వుండాలి



ఎల్బీనగర్ (జనం సాక్షి) : శ్రీ రేణుకా ఎల్లమ్మ, మైసమ్మ తల్లికి బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్న TPCC ప్రచార కమిటీ రాష్ట్ర కో -కన్వీనర్ ,టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త-స్వప్న దంపతులు, వారి కుటుంబ సభ్యులు. మంగళవారం నాడు హయత్ నగర్ బాటలింగ్ కంపెనీ లో శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి అమ్మవారికి ,ఉప్పలమ్మ తల్లి అమ్మవారిని వారి కుటుంబ సమేతంగా దర్శించుకొని, మైసమ్మ ఎల్లమ్మ ఉప్పలమ్మకు బోనాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు రైతులు అందరూ బాగుండాలని, సుఖసంతోషాలతో జీవించాలని రాష్ట్ర ప్రజలు అందరూ సుభిక్షంగా ఉండాలని, రాష్ట్ర ప్రజలు రైతులు, అంతా పాడి పంటలతో విలసిల్లాలని అందరూ ఆనందంగా వుండాలని కోరుకుం టున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప్పల స్వప్న, వారి కుమారులు ఉప్పల సాయికిరణ్, ఉప్పల సాయి తేజ గార్లు బంధుమిత్రులు బంధుమిత్రులు, మహిళా కార్మికులు, తదితరులు ఉన్నారు.

# నగరంలోని ఆయా ప్రాంతాల నుంచి కాల్స్

### సమస్యల్ని తక్షణమే పరిష్కరించాలని ఎండీ ఆదేశం : క్షేత్ర స్థాయిలో పర్యటించాలని అధికారులకు సూచన




హైదరాబాద్ (జనంసాక్షి) : జలమండలిలో డయల్ యువర్ ఎండీ కార్యక్రమానికి పునఃప్రారంభించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో ఎండీ సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని పునఃప్రారంభించి.. వినియోగదారుల నుంచి నేరుగా ఫోన్ కాల్స్ స్వీకరించి వారి సమస్యల్ని తెలుసుకున్నారు. ఎండీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల నుంచి వచ్చిన సమస్యల్ని అత్యవసరంగా పరిష్కరించాలన్నారు. తాగునీటి సరఫరా, మురుగు నీటి నిర్వహణ, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఫిర్యాదులు వచ్చిన ప్రాంతాలను తక్షణమే సంబంధిత డీజీఎంలు, మేనేజర్లు సందర్శించి.. వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. కొవిడ్ అనంతరం ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని పునఃప్రారంభించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ.. ఎండీ సుదర్శన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. శనివారం సాయంత్రం సరిగ్గా 4 గంటలకు కార్యక్రమం ప్రారంభమైంది. అప్పటి నుంచి.. 5.30 గంటల వరకు అనగా గంటన్నరపాటు కొనసాగింది. ఈ సమయంలో 36 మంది వినియోగదారులు ఫోన్ చేసి తమ సమస్యల్ని నివేదించారు. నగరంలోని ఉప్పల్, దిల్ సుఖ్ నగర్, నాగోల్, షేక్ పేట్, ఓల్డ్ సిటీ, గౌలిపుర, బాలానగర్, జూబ్లీ హిల్స్, పంజాగుట్ట, నాంపల్లి తదితర ప్రాంతాల నుంచి ఫోన్ చేసి వారి సమస్యల్ని వివరించారు. సమస్యల్లో ఎక్కువగా తాగునీటి సరఫరా, కలుషిత నీరు, లో ప్రెజర్, సీవరేజి ఓవర్ ఫ్లో, పైపు లైన్ల నుంచి లీకేజీలు, డ్రైనేజీ సమస్యలున్నాయి. జీహెచ్ఎంసీ అవతల, ఓఆర్ ఆర్ లోపలి ప్రాంతాల నుంచి కొత్త కనెక్షన్ల కోసం ఫోన్ చేశారు. ఈ పరిధిలో ఓఆర్ఆర్ ఫేజ్-2 ప్రాజెక్టులో భాగంగా రిజర్వాయర్లు పూర్తి కాగా.. డిస్ట్రిబ్యూషన్ లైన్ల నిర్మాణం పూర్తయిన వెంటనే కనెక్షన్లు మంజూరు చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. వినియోగదారుల నుంచి వచ్చిన సమస్యలు, ఫిర్యాదుల్ని సంబంధింత జీఎం, సీజీఎంలు నోట్ చేసుకుని.. వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈడీ డా.ఎం.సత్యనారాయణ, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్.ప్రవీణ్ కుమార్, ఆపరేషన్స్ డైరెక్టర్-2 స్వామి పాల్గొన్నారు.

# గ్రామస్తులపై ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి దురుసు ప్రవర్తన

### మాజీ వార్డు సభ్యులు బోయిని ఆంజనేయులు ఆరోపణ



జనం సాక్షి/ కొల్చారం : కొల్చారం మండలం పైతర గ్రామంలో పారిశుద్ధ్య లోపంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇళ్ల మధ్య పెద్ద పెద్ద చెట్లు పెరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మురికి కాలువలు శుభ్రం చేయకపోవడంతో దోమలు స్వైర విహారం చేసి ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్తే ప్రజల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ మాట్లాడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# కస్తూర్బా వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ



దౌల్తాబాద్ జూన్ 26(జనంసాక్షి) : మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లోని కస్తూర్బా బాలికల పాఠశాలను జి ఈ సి ఓ ముక్తేశ్వరి బుధవారం పాఠశాలను ఆకస్మిక తనకి చేశారు. పాఠశాలలో విద్యార్థుల కోసం నిర్మాణం చేసిన మరుగుదొడ్లను మొదలుకొని పాఠశాలలో అన్ని గదులను తనిఖీ చేసి విద్యార్థినిల హాజర పట్టిక తో పాటు పలు రిజిస్టర్లను తనిఖీ చేశారు.అనంతరం ఆమె స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల కోసం ఇచ్చిన మెనూ ప్రకారంగా ప్రతి ఒక్కటి పాటించాలని ఆమె తెలిపారు పిల్లల భవిష్యత్తు కోసం కోట్లాది రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తున్న ప్రతిపక్షకు మనం జవాబుదారీగా ఉండాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి రాధిక తో పాటు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# జోగిపేటలో మాదకద్రవ్యాల నిర్మూలనకై అవగాహన ర్యాలీ



జోగిపేట, జూన్26 (జనంసాక్షి): మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణాకు వ్యతిరేకంగా బుధవారం జోగిపేట మున్సిపల్ పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని జోగిపేట సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ సీఐ డి. అనిల్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్విని యోగ దినోత్సవ సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నమన్నారు. పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ బసవేశ్వర చౌరస్తా, గౌని చౌరస్తా, క్లాక్ టవర్ అంబేద్కర్ చౌరస్తా మీదుగా కొన సాగింది. హనుమాన్ చౌరస్తా వద్ద భారీ మానవహారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో డ్రగ్స్, మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడానికి పోరాడు తామని సిఐ అన్నారు. ప్రజలు పోలీసు లకు సహకరించి నిర్మూలనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జోగిపేట ఎస్సై అరుణ్‌కుమార్‌గౌడ్, ఉపాధ్యాయులు జంగిల్ అనిల్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే
# ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు

ఏటూరు నాగారం (జనంసాక్షి) : శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదుని, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్ అన్నారు. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో ప్రజల సమస్యలు తెలుసుకునే దిశగా ఆదివారం ఏటూరు నాగారం మండలంలోని గోగుపల్లి గ్రామంను ఏటూర్ నాగారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ ఎస్కే తాజుద్దీన్ లు సందర్శించారు. గోగుపల్లి ప్రజలతో మాట్లాడిన సిఐ,ఎస్ఐ వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకొని వారు ప్రదానంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు వర్షాకాలం వస్తున్నందున. శిధిలావస్థలో ఉన్న ఇళ్లల్లో నివాసం ఉండకూడదన్నారు. వర్షాలకు గోడలు పూర్తిగా తడిసిపోయి కూలిపోయే ప్రమాదం ఉందని తడిసిన గోడలు, కరెంటు పోల్స్ ముట్టుకోవద్దన్నారు. మలేరియా గాని, ఇతర జ్వరాల పట్ల జాగ్రత్తలు వహించాలని అవసరమగు మందులను కనీస అవసరాలు సమకూర్చే విధంగా కృషి చేస్తామన్నారు. స్వార్ధప్రయోజనాల కోసం అసాంఘిక శక్తులు గుత్తి కోయ గుడాల అమాయక ప్రజలకు మాయమాటలు చెప్పి బలిచేస్తున్నారని ప్రతి ఒక్కరు ఈ విషయాన్నీ గమనించి అసాంఘిక శక్తులకు ఎవరు కూడా ఆశ్రయం ఇవ్వొద్దని కొత్త వ్యక్తులు తమ గూడాలకు వస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించవలసిందిగా కోరారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఆదివాసీ ప్రజలకు పోలీసులు ఎప్పుడూ తోడుగా ఉంటారునీ, పోలీసులకు శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలందరూ సహకరించాలని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఎవరు కూడా దూరం కావద్దని, ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.